హసన్‌పర్తి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): హసన్‌పర్తి పోలీసుస్టేషన్ పరిధి ఎల్లాపూర్ శివారు బావుపేట క్రాసురోడ్డులో శుక్రవారం రాత్రి ఓ కిరాణం షాపు నిర్వహిస్తున్న పాలకుర్తి యుగంధర్ భార్య సమత మెడలో నుంచి మూడున్నర తులాల బంగారు గొలుసు(పుస్తెల తాడు) తెంపుకొని పోయినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. విషయం తెలిసిన కాజీపేట ఏసీపీ తిరుమల్‌తో పాటు హసన్‌పర్తి ఇన్‌స్పెక్టర్ వట్టి చేరాలు, అడ్మిన్ ఎస్సై దేవేందర్, ఎస్సై రవిందర్, క్రైం కానిస్టేబుల్ క్రాంతి కుమార్ పోలీసు సిబ్బందితో కలిసి చోరీ కేసు వివరాలను అడిగి తెలుసుకున్నారు. చోరీ జరిగిన తీరుపై పోలీసులను అప్రమత్తం చేశారు.

కలెక్టరేట్ ఎదుట హమాలీ కార్మికుల ధర్నా

హనుమకొండ కలెక్టరేట్, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని, పెన్షన్ రూ.10వేలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ శనివారం హమాలీ కార్మికులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి రాగుల రమేష్, ఆల్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల చక్రపాణి మాట్లాడుతూ.. జిల్లాలో వివిధ రంగాలలో పని చేస్తున్న 8వేల మంది హమాలీ కార్మికులకు బతుకుభారం అవుతుందని, కష్టాల కడలిలో ఉన్న కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్‌రెడ్డికి అందజేశారు. ధర్నాలో పెద్ద సంఖ్యలో హమాలీ కార్మికులు పాల్గొన్నారు.

డీజే ఆపరేటర్‌పై కత్తితో దాడి

ఎల్కతుర్తి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): పెళ్లి బరాత్‌లో డ్యాన్స్ చేయడానికి సహకరించనందుకు ఆగ్రహించిన యువకుడు డీజే సౌండ్ ఆపరేటర్‌పై కత్తితో దాడి చేసి తీవ్రంగా గాయ పర్చిన సంఘటన మండలంలో శుక్రవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. ఎస్సై అక్కెనపల్లి ప్రవీణ్‌కుమార్ తెలిపిన ప్రకారం.. మండలంలోని బావుపేటకు చెందిన సబ్బు అభిలాష్ వివాహం శుక్రవారం జరిగింది. గ్రామంలోబరాత్(ఊరేగింపు) నిర్వహించడానికి దాట్ల నరేందర్‌కు చెందిన డీజేను ఏర్పాటు చేసుకోగా, అదే గ్రామానికి చెందిన ఈరెల్లి మధు డీజేను ఆపరేటర్ చేస్తున్నాడు. ఈ క్రమంలో గ్రామానికి చెందిన పున్నం అనురుధ్ అలియాస్ సిద్దు డీజే ముందు డ్యాన్స్ చేస్తుండగా అర్ధరాత్రి ఆలస్యం అయ్యిందని డీజేను కాస్తా ముందుకు కదిలించారు. దీంతో ఆగ్రహించిన అనురుధ్ పాత కక్షలు దృష్టిలో పెట్టుకుని డీజే ఆపరేట్ చేస్తున్న మధుపై వెంట తెచ్చుకున్న కత్తితో దాడికి పాల్పడగా మెడ భాగంలో తీవ్ర గాయమైంది. దాడిని అడ్డుకోవడానికి వెళ్లిన డీజే యజమాని నరేందర్‌పై సైతం అనురుధ్ కర్రతో దాడిచేసి గాయపర్చాడు. తీవ్ర గాయాలైన మధును వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. దాడికి పాల్పడిన అనురుధ్ పరారీలో ఉన్నాడు. బాధితుడు మధు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు.

ఎస్సార్ విశ్వవిద్యాలయంలో సదస్సు ప్రారంభం

హసన్‌పర్తి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని అనంతసాగర్ ఎస్సార్ విశ్వవిద్యాలయంలో సాఫ్ట్ కంప్యూటింగ్ రిసెర్చ్ సొసైటీ సౌజన్యంతో రెండు రోజుల పాటు నిర్వహించే 3వ సీఆర్ఎం-2025 సదస్సు శనివారం ప్రారంభమైంది. ఈ సందర్భంగా నిట్ వరంగల్ ప్రొఫెసర్ వి.వాసు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత ప్రపంచంలో రోబోటిక్స్, కంట్రోల్స్ అంశాలకు ఎంతో ప్రాధాన్యత ఉందని తెలిపారు. వీటిపై ఎన్నో పరిశోధనలు జరుగుతున్నాయని, యువ పరిశోధకులకు ఎన్నో అవకాశాలున్నట్లు తెలిపారు. ఎస్సార్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ డాక్టర్ దీపక్ గార్గ్ మాట్లాడుతూ ఈ సదస్సులో నూతన ఆవిష్కరణలు, పరిశోధనలను తెలుసుకోవడానికి ఎంతగానో దోహదపడుతున్నాయనితెలిపారు. రెండు రోజులుగా జరుగనున్న సదస్సులో 130కి పైగా పరిశోధనా పత్రాలను ప్రతినిధులు ఆన్‌లైన్, ఆఫ్‌లైన్ విధానం ద్వారా సమర్పిస్తున్నారన్నారు. దీనికి కన్వీనర్‌గా మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం హెడ్ ప్రొఫెసర్ డాక్టర్ పంకజ్‌కుమార్ వ్యవహరిస్తున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో భోపాల్ సీఎస్ఐఆర్-ఏఎంపీఆర్ఐ సైంటిస్టు డాక్టర్ దీపెన్‌కుమార్ రజక్, ఎస్సార్‌యూ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్.అర్చనారెడ్డి, వివిధ విభాగాధిపతులు డాక్టర్ లియోజోసెఫ్, డాక్టర్ పి.సమ్మయ్య, పి.సతీష్‌కుమార్, డాక్టర్ ఎం.సుబ్బారావు, డాక్టర్ ఎన్.ప్రవీణదేవి, డాక్టర్ కుమార్ సౌరవ్, డాక్టర్ సుబోధ్‌కుమార్, సందీప్, డాక్టర్ సంతోష్, డాక్టర్ శితెందు సోమ్, తదితరులు పాల్గొన్నారు.

వల్లూరి రామచంద్రం సమర్థతకు గుర్తింపు





రిజిస్ట్రార్ వల్లూరి రామచంద్రంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న మిట్టపల్లి సురేందర్, పుల్లా శ్రీనివాస్, పార్టుటైం అధ్యాపకులు, తదితరులు

ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్

కేయూ క్యాంపస్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో రెండో అతిపెద్ద కాకతీయ యూనివర్సిటీకి సమర్థుడైన దళిత ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంకు రిజిస్ట్రార్‌గా అవకాశం కల్పించి సరైన గుర్తింపు కల్పించారని ప్రముఖ సినీ గేయ రచయిత మిట్టపల్లి సురేందర్, ఆల్ ఇండియా వర్సిటీ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్ అన్నారు. శనివారం కేయూ పరిపాలన భవనం కేయూ కొత్త రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంను కలిసి పుష్పగుచ్ఛం, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ బొల్నేపాక ప్రభాకర్, డాక్టర్ సంగాల ఎఫ్రాహ్‌మ్‌రాజ్, మంద శ్యామ్, పుల్లా కుమార్, పుల్లా కొమురయ్య, పుట్టా భిక్షపతి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అభినందనల వెల్లువ

కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్‌గా కొత్తగా బాధ్యతలు చేపట్టిన ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రంను శనివారం వర్సిటీ పరిపాలన భవనంలోని తన చాంబర్‌లో ఇల్లందుల మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య, అఖిల భారత ఐక్యవేదిక రైతు సంఘం (ఏఐయూకేఎస్)రాష్ట్ర సహాయ కార్యదర్శి చంద్రన్న, రాష్ట్ర నాయకులు జగ్గన్న, కేయూ స్కాలర్, పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.నరసింహరావు, జిల్లా అధ్యక్షుడు అలువాల నరేశ్, రాష్ట్ర నాయకులు కావ్య, బాలు, అనూష, పృథ్వీరాజ్, వంశీ, సంగీత, పవన్ కల్యాణ్, గణేశ్, శ్రీజ, జ్యోతి, సాధన, మానసన, సాత్విక, చందన తదితరులు పాల్గొన్నారు. ధర్మ స్టూడెంట్ యూనియన్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు పూరెళ్ళ విష్ణు, కన్వీనర్లు ఠాగూర్, అన్నమయ్య, విజయ్, రాకేశ్, ప్రతాప్, నితీశ్, రక్షిత, ప్రవీణ్, నందిని, ప్రియదర్శిని తదితరులున్నారు. ఆల్ ఇండియా వర్సిటీ ఎంప్లాయిస్ యూనియన్ ఉపాధ్యక్షుడు డాక్టర్ పుల్లా శ్రీనివాస్, ఎంఎస్ఎఫ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శులు పొడేటి శ్రీనివాస్, డాక్టర్ ఎన్.సుజాత, డాక్టర్ సంగాల ఎఫ్రాహ్‌మ్‌రాజ్, బొల్నేపాక ప్రభాకర్, ఇంద విజయారావు, మంద శ్యాంసన్, తెలంగాణ అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు జన్ను భాస్కర్, కేయూ కాంట్రాక్టు అధ్యాపకుల సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ డాక్టర్ శ్రీధర్‌కుమార్‌లోథ్, ఆశీర్వాదం, మధుకర్‌రావు, సదాశివ, సంగీత్, సుజాత, సునిత, బ్లెస్సీ ప్రియాంక, ఎం.లింగయ్య, సీహెచ్. శ్రీనివాస్, సూర్యనారాయణ, సాధు రాజేశ్, కనుకయ్య, చందూలాల్, సాంబశివ, ప్రసాద్, నాగయ్య, రవీందర్, సీహెచ్.రాజ్‌కుమార్, ఓ.మోహన్, డి.భిక్షపతి, ప్రవీణ్, డాక్టర్ ఎడ్ల ప్రభాకర్, డాక్టర్ ఎ.సుదయ్య, సంజీవ్, డాక్టర్ వంగాల సుధాకర్, పింగళి కళాశాల ప్రిన్సిపాల్ బి.చంద్రమౌళి, వైస్ ప్రిన్సిపాల్ సుహాసిని, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ సురేశ్‌బాబు, శ్రీనివాస్, రాజిరెడ్డి, ఎన్జీవోస్ సంఘాల నేతలు తిరుపతి, రాజు, డీసీఎం రాజు, రజిత, బోధనేతర ఉద్యోగుల పోలేపాక కోర్నేల్, సంగాల గిడియన్, నర్సింహస్వామి, రామనర్సయ్య, ప్రకాశ్, టి.మల్లయ్య, పార్టుటైం అధ్యాపకుల సంఘం నేతలు డాక్టర్ వై.రాంబాబు, దేవోజీనాయక్, లక్ష్మీనారాయణ, సోల్తి కిరణ్‌గౌడ్, డాక్టర్ నాగేశ్వర్‌రావు, కృష్ణ సుమంత్, మోహన్, శ్రీకాంత్‌యాదవ్, పెరుమాండ్ల వెంకటేశ్వర్లు, శ్యాంసుందరాచారి, రవీందర్, రజనీకాంత్, డాక్టర్ జి.మాణిక్యరావు, డాక్టర్ పి.శ్రీనివాస్, డాక్టర్ వై.ప్రభాకర్, సోమలింగం, లక్ష్మణ్ పాల్గొన్నారు.

కేయూ ఎంఎస్ఎఫ్ నేతృత్వంలో సంబురాలు..

కాకతీయ యూనివర్సిటీ నూతన రిజిస్ట్రార్‌గా ప్రొఫెసర్ వల్లూరి రామచంద్రం బాధ్యతలు చేపట్టిన సందర్భంగా మాదిగ స్టూడెంట్స్ యూనియన్ నేతలు బాణసంచా కాల్చి, మిఠాయిలు పంచుకుని వర్సిటీ మొదటి గేటు ఎదుట సంబురాలు చేశారు.

కొంత ఎక్కువ.. ఎంతో తక్కువ..



- మిశ్రమంగా కేంద్ర ప్రభుత్వ బడ్జెట్
- దీర్ఘకాలిక ప్రాజెక్టులకు కానరాని మోక్షం
- కొన్ని పనులకు నిధుల కేటాయింపు
- విమానాశ్రయం, లెదర్ పార్కు ఏర్పాటు దిశగా అడుగులు
- జిల్లాకో కేన్సర్ ఆస్పత్రి ప్రకటనతో ప్రయోజనం
- చిన్నపరిశ్రమలు, స్టార్టప్‌లకు చేయూత
- ఆదాయం పన్ను పరిమితి పెంపుతో హర్షం
- కిసాన్ కార్డు రుణ పరిమితి పెంపుతో ఆనందం
- అసంఘటిత కార్మికులకు వైద్య భరోసా
- నిర్మలమ్మ కేంద్ర బడ్జెట్‌పై మిశ్రమ స్పందన

కేంద్ర బడ్జెట్ - 2025 ఉమ్మడి వరంగల్ జిల్లాకు కొంత మోదం.. కొంత ఖేదం కలిగించింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఓరుగల్లు ప్రజలకు పెద్దగా వరాలను ఏమీ కురిపించలేదు. కొన్ని ప్రతిపాదిత పథకాలకు నిధులను కేటాయించి సంతోషపెట్టారు. అయితే దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను ప్రస్తావించలేదు. నిధులూ కేటాయించలేదు. రైల్వే పరంగా కొత్త లైన్లు, ప్రాజెక్టులు ప్రకటించలేదు. ఏళ్ల కల అయిన కాజీపేట రైల్వే డివిజన్ ప్రస్తావన లేదు. కోచ్ ఫ్యాక్టరీకి మాత్రం నిధులు ఇచ్చారు. ఇక మెగా టెక్స్‌టైల్ పార్కుకు నిధుల ఊసేలేదు. అలాగే మేడారం జాతరకు జాతీయ హోదా దక్కలేదు. బయ్యారం ఉక్కుఫ్యాక్టరీ ముచ్చటే లేదు. అయితే పేద, మధ్య తరగతి వర్గాలకు మాత్రం కేంద్రం వరాలను కురిపించింది. రైతులకు పెద్ద పీట వేసింది. చిన్న, మధ్య తరహా పరిశ్రమల వృద్ధికి చేయూతనిచ్చింది. ప్రధానంగా ఆదాయం పన్ను విషయంలో భారీ ఊరటను కల్పించింది. రూ.12లక్షల మేర ఆదాయం వరకు పన్నును మినహాయించింది. దీంతో ఉమ్మడి జిల్లాలో సుమారు 18 లక్షల మంది మధ్యతరగతి వారికి లబ్ధి కలుగనున్నది. విమానాశ్రయాలను అభివృద్ధి చేస్తామనే ప్రకటతో మామునూరు ఎయిర్‌పోర్టుకు అడుగులు పడనున్నాయి. చిన్న పరిశ్రమలకు రాయితీ ప్రకటనతో పరిశ్రమల ఏర్పాటుకు పూల బాట పడనుంది. అలాగే జిల్లాకో కేన్సర్ ఆస్పత్రి ఏర్పాటుతో ఉమ్మడి జిల్లాలో ఆరు ఆస్పత్రులు నిర్మించనున్నారు. అసంఘటిత కార్మికులకు కేంద్రం శుభవార్త చెప్పింది. హెల్త్ కార్డులు అందించి యేటా రూ.5లక్షల వరకు ఆరోగ్య సదుపాయం కల్పించింది. మొత్తంగా కేంద్ర బడ్జెట్ ఉమ్మడి జిల్లా ప్రజలకు కొంత ఆశాజనకంగా ఉన్నట్లు ఆర్థిక నిపుణులు చెబుతున్నారు.

- హనుమకొండ, ఆంధ్రజ్యోతి



మోదం

- మామునూరు విమానాశ్రయం
- లెదర్ పార్కు
- చిన్న తరహా పరిశ్రమల ఏర్పాటు
- రూ.12లక్షల వరకు పన్ను మినహాయింపు
- కిసాన్ క్రెడిట్ కార్డు రుణ పరిమితి పెంపు
- ఆరు జిల్లాల్లో కేన్సర్ ఆస్పత్రుల ఏర్పాటు
- అసంఘటిత కార్మికులకు వైద్య భరోసా

ఖేదం..

- కాజీపేట రైల్వే డివిజన్ ప్రస్తావన కరువు
- కొత్త రైల్వే మార్గాల ఊసే లేదు..
- సైనిక్ స్కూల్ మాటే లేదు..
- కానరాని గిరిజన విశ్వవిద్యాలయం
- మెగా టెక్స్‌టైల్ పార్కుకు నిధులు లేవు
- మేడారం జాతరకు జాతీయ హోదా లేదు
- బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ ముచ్చటే లేదు

వివరాలు : 8 లో..

గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయండి

- కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే



మ్యూజికల్ గార్డెన్‌లో పరిసరాలు పరిశీలిస్తున్న కమిషనర్

వరంగల్ కార్పొరేషన్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): నిర్దేశిత గడువులోగా అభివృద్ధి పనులు పూర్తి చేయాలని బల్దియా కమిషనర్, కుడా వైస్ చైర్మన్ అశ్విని తానాజీ వాకడే అధికారులకు సూచించారు. శనివారం కుడా ఆధ్వర్యంలో కాకతీయ మ్యూజికల్ గార్డెన్స్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. అక్కడ జరుగుతున్న పనులపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ.. గార్డెన్‌లోని పిల్లల పార్కులో గతంలో ఏర్పాటు చేసిన పరికరాలు, ఆట వస్తువులు దెబ్బతింటే వెంటనే వారికి మరమ్మతులు చేసి వినియోగంలోకి తేవాలని సూచించారు. క్యాంటీన్ ముందు భాగంలో గ్రీనరీ ఏర్పాటు చేయాలన్నారు. గార్డెన్ ప్రాంతం నుంచి నాలా వెలుతున్నందున చెత్తా చెదారం రాకుండా ఉండడానికి గార్డెన్ ముందు వైపు జాలి ఏర్పాటు చేయాలన్నారు. నిర్మాణ సంబంధ అన్ని పనులు మార్చి చివరి వారం వరకు పూర్తి చేయాలన్నారు. భద్రకాళి బండ్‌లో పూడిక తీత (డిస్టిలింగ్) ప్రాంతాన్ని వైస్ చైర్మన్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కుడా సీపీవో అజిత్‌రెడ్డి, ఈఈ భీంరావుతో పాటు కుడా అధికారులు పాల్గొన్నారు.

ఆర్ట్స్ కళాశాలలో ఆదివారం జరగనున్న బీసీ యుద్ధభేరి సభకు సిద్ధమవుతున్న ప్రాంగణం



కోటా కోసం కొట్లాట!

నేడు ఓరుగల్లులో బీసీ జంగ్ సైరన్

- ఆర్ట్స్ కాలేజీలో లక్ష మందితో బీసీ యుద్ధభేరి
- పార్టీలకు అతీతంగా ఏకమవుతున్న ప్రజాప్రతినిధులు
- కామారెడ్డి బీసీ డిక్లరేషన్ ప్రకారం 42శాతం రిజర్వేషన్ కోసం డిమాండ్
- ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్ల రద్దు, మహిళ రిజర్వేషన్లలో బీసీల వాటా
- బీసీ కోటా తేలాకే స్థానిక ఎన్నికలు పెట్టాలని డిమాండ్
- బీసీ యుద్ధభేరికి జాతీయ నేతలను ఆహ్వానించిన నిర్వాహకులు

8

ఆపరేషన్ స్మైల్ ద్వారా 161మంది చిన్నారులకు విముక్తి

- వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

వరంగల్ క్రైం, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఆపరేషన్ స్మైల్ ద్వారా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 161 మంది చిన్నారుల విముక్తి కలిగించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పేర్కొన్నారు. జనవరి మొదటి తారీఖు నుంచి నెలాఖరు వరకు కేంద్ర ప్రభుత్వ ఆదేశాలతో వరంగల్ పోలీస్ కమిషనరేట్ బలగాలు, బాలల సంరక్షణ విభాగం, చైల్డ్‌లైన్, కార్మికశాఖతో కలిసి హనుమకొండ, వరంగల్, జనగామ జిల్లాల్లో సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో బాల కార్మికుల, బడి మానేసిన 161 మంది బాలబాలికలను గుర్తించి వారిని బాలల సంరక్షణ గృహానికి తరలించామన్నారు. వీరిలో 137 మంది బాలలు, 24 మంది బాలికలు ఉన్నారన్నారు. బాలల సంరక్షణ గృహానికి తరలించిన వారిలో తెలంగాణకు చెందిన వారు 92, ఇతర రాష్ట్రాలకు చెందిన వారు 69 మంది ఉన్నారన్నారు. చిన్నారులతో పనిచేయించుకున్న ఏడుగురు యాజమానులపై కేసు నమోదు చేశామన్నారు. ఉత్తరప్రదేశ్‌కు చెందిన బాలికను దర్పణ్ యాప్ ద్వారా గుర్తించి తల్లితండ్రులకు అప్పగించామన్నారు. తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని, చిన్నారులను పనిలో పెట్టుకునే యజమానులకు రెండేళ్ల జైలు శిక్షతో పాటు రూ.50వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు.

శాసన మండలి ఎన్నికలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

- ఎన్నికల ప్రవర్తనా నియామవళి పకడ్బందీగా అమలు చేయాలి
- వీసీలో కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి

హనుమకొండ కలెక్టరేట్/వరంగల్ కలెక్టరేట్, ఫిబ్రవరి1(ఆంధ్రజ్యోతి): శాసన మండలి సభ్యుల ఎన్నికలు సజావుగా జరిగేలా కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి సుదర్శన్‌రెడ్డి టీచర్స్ ఎమ్మెల్సీ స్థానం ఎన్నికలపై ఉన్నతాధికారులతో కలిసి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ.. ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయుల స్థానానికి ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో ఎన్నికలు జరిగే జిల్లాల వ్యాప్తంగా ఎన్నికల నియామవళి కట్టుదిట్టంగా అమలు చేయాలన్నారు. 24 గంటలు, 48 గంటలు, 72 గంటలలో తీసుకోవాల్సిన చర్యలపై రిపోర్టు అందించాలన్నారు. రాజకీయ పార్టీలకు సంబంధించి నోటిఫికేషన్ ఫిబ్రవరి 3న విడుదల చేస్తామని, ఫిబ్రవరి 3 నుంచి ఫిబ్రవరి 10వరకు నామినేషన్ల స్వీకరణ, 11న స్క్రూటినీ, 13లోపు ఉపసంహరణ గడువు ఉంటుందని, ఫిబ్రవరి 27న పోలింగ్ జరుగుతుందని, మార్చి 3న ఫలితాలు ఉంటాయన్నారు.

హనుమకొండ కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. జిల్లాలో ఉపాధ్యాయులకు సంబంధించి 24 పోలింగ్ కేంద్రాలు ఉన్నాయని, జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళికి సంబంధించిన నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేస్తున్నామన్నారు. వరంగల్ జిల్లా కలెక్టర్ సత్య శారద మాట్లాడుతూ.. వరంగల్ జిల్లాలో 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



హనుమకొండ కలెక్టరేట్ నుంచి వీసీలో పాల్గొన్న కలెక్టర్ ప్రావీణ్య, ఇతర అధికారులు

బహిరంగ వేలం ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా ! హన్మకొండలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల కో-ఎడ్యుకేషన్ నందు కూల్చివేసిన పాత భవనాలకు చెందిన పాత కర్ర అమ్మకం చేయడానికి తేది: 08-02-2025 శనివారం రోజున మధ్యాహ్నం గం॥2-30ని॥లకు బహిరంగ వేలం నిర్వహించడం జరుగుతుంది. ఈ వేలంలో పాల్గొను వారు ధరావత్ సొమ్ము క్రింద ప్రిన్సిపాల్, ప్రభుత్వ జూనియర్ కళాశాల, హనుమకొండ పేరు మీద రూపాయలు రూ॥ 20,000/-ల డి.డి.ని తీసుకొని తేది: 06-02-2025 సాయంత్రం నాలుగు గంటలలోపు కళాశాల ఆఫీసులో అందజేయగలరు.

పూర్తి వివరాలకు :
ప్రభుత్వ జూనియర్ కళాశాల (కో-ఎడ్యుకేషన్)
హనుమకొండ ఆఫీసు నందు సంప్రదించగలరు.

సోనియా వ్యాఖ్యలు దిగజారుడు రాజకీయాలకు నిదర్శనం

బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకుడు మాను నాయక్



అమరవీరుల స్థూపం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న బీజేపీ ఎస్టీ మోర్చా నాయకులు

రాంనగర్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రపతి ద్రౌపది ముర్ముపై సోనియాగాంధీ చేసిన వ్యాఖ్యలు ఆమె దిగుజారుడు రాజకీయాలకు నిదర్శమని బీజేపీ ఎస్టీ మోర్చా రాష్ట్ర నాయకుడు మాను నాయక్ అన్నారు. ద్రౌపది ముర్ముపై సోనియాగాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ శనివారం హనుమకొండ అమరవీరుల స్థూపం వద్ద ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షుడు తిరుపతి ఆధ్వర్యంలో సోనియాగాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసేందుకు రాగా, సుబేదారి పోలీసుల అడ్డుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకుడు నాను నాయక్ మాట్లాడుతూ.. రాష్ట్రపతిపై అహంకార వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యంపై దాడి చేయడమే అన్నారు. సోనియా వ్యాఖ్యలు భారతీయ మనోభావాలను దెబ్బతీశాయన్నారు. కాంగ్రెస్ వైఖరిని మహిళా సమాజం, దేశ ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని అవమానించిన సోనియాగాంధీ వెంటనే క్షమాణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గణేశ్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షుడు సంద్ర మధు, 61వ డివిజన్ అధ్యక్షుడు లావుడ్య రఘు, నవీన్, రవి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఎన్నికలకు సహకరించాలి

- రాజకీయ పార్టీల ప్రతినిధులను కోరిన కలెక్టర్

వరంగల్ కలెక్టరేట్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): నల్లగొండ, ఖమ్మం, వరంగల్ టీచర్స్ ఎమ్మెల్సీ ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు సహకరించాలని కలెక్టర్ కోరారు. శనివారం వరంగల్ కలెక్టరేట్‌లో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. ఈ నెల 3 నుంచి 10 వరకు నామినేషన్లు స్వీకరిస్తామని, 11న స్క్రూటినీ, 13న ఉపసంహరణ ఉంటుందని అన్నారు. ఈ నెల 27వ తేదీన ఉదయం 8 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ ఉంటుందన్నారు. మార్చి 3న నల్లగొండ జిల్లాలో ఓట్లను లెక్కిస్తారని తెలిపారు. వరంగల్ జిల్లాలో మొత్తం 13 పోలింగ్ కేంద్రాలను ఏర్పాట్లు చేశామన్నారు. ఈ సమావేశంలో డీఆర్‌వో విజయలక్ష్మీ, ఎలక్షన్ డీటీ రంజిత్‌తో పాటు కాంగ్రెస్, బీజేపీ, బీఎస్పీ, టీడీపీ, వైఎస్సార్‌సీపీ నాయకులు ఎండి.నేహాల్, హరిశంకర్, అనిల్ కుమార్, కుసుమ శ్యాంసుందర్, రజనీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ సత్య శారద

పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

రానున్న పంచాయతీ ఎన్నికలను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ సత్యశారద సూచించారు. సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికల నిర్వహణపై శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. జిల్లాలోని 317గ్రామ పంచాయతీలు ఉన్నాయని, వాటిలో సెన్సిటివ్, హైపర్ సెన్సిటివ్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. గతంలో జరిగిన పొరపాట్లు పునరావృతం కాకుండా చూడాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం అర్హులను ఎంపిక చేసి నివేదిక సమర్పించాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి.సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామిరెడ్డి, డీపీవో కల్పన, డీఆర్‌డీవో కౌసల్యాదేవి, హౌసింగ్ పీడీ గణపతి, ఎంపీడీవోలు, ఎంపీవోలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

భారీగా గుట్కాల పట్టివేత

వరంగల్ క్రైం, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : వరంగల్ పోలీసు కమిషరేట్ పరిధిలోని వివిధ పోలీస్‌స్టేషన్‌ల పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా విక్రయిస్తున్న గుట్కాలను పట్టుకొని సీజ్ చేసినట్లు టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్ తెలిపారు. నర్సంపేట పీఎస్ పరిధిలో సాయినగర్‌కు చెందిన సంతోషిమాత కిరాణం నిర్వాహకుడు మల్యాల మధు నుంచి రూ.5,550 విలువ చేసే గుట్కాలు, పాఖాల రోడ్డులో కొలరియా విజయ్ నుంచి రూ.7,800 విలువ చేసే గుట్కాలు, మల్యాల సదానందం నుంచి రూ.26,200 గుట్కాలు, వల్లభ్‌నగర్‌లోని శ్రీకాంత్ నుంచి రూ.91,600 గుట్కాలను స్వాధీనం చేసుకొని స్థానిక పోలీసులకు అప్పగించారు. అదే విధంగా మిల్స్‌కాలనీ పరిధిలో శివనగర్‌కు చెందిన కొంతం చంద్రయ్య నుంచి రూ.14,560 విలువ చేసే గుట్కాలను స్వాధీనం చేసుకున్నారు. అలాగే ఐనవోలు పీఎస్ పరిధిలో పీడీఎస్ రైస్ తరలిస్తుండగా ఆటో సీజ్‌చేసి రూ.15,000 విలువ చేసే 6క్వింటాళ్ల రైస్‌ను స్వాధీనం చేసుకున్నారు. అదే విధంగా మిల్స్‌కాలనీ పీఎస్ పరిధిలో 14 క్వింటాళ్ల రైస్‌ను పట్టుకున్నట్లు ఏసీపీ మధుసూదన్ తెలిపారు.

వసంత పంచమి శుభాకాంక్షలతో...
మరి కొన్ని రోజులు మాత్రమే



కుడ గ్రౌండ్ బాలసముద్రం, హన్మకొండ

Economy Classified Display COLOUR CLASSIFIED DISPLAY
ఆంధ్రజ్యోతి లో ప్రకటన ఇవ్వండి - అధిక ప్రచారం పొందండి
బ్లాక్ & వైట్ స్కేర్ సెం.మీ. Rs.170/-
ప్రతి మంగళ వారం & శుక్ర వారం కలర్ స్కేర్ సెం.మీ. మాత్రమే Rs. 220/-
సింగిల్ మరియు డబుల్ కాలమ్స్ మాత్రమే...
వివరాలకు సంప్రదించగలరు
హన్మకొండ : 9985411677, 9985411676,
వరంగల్ : 9985406150, 9985408173
జనగామ : 9866431354, మహబూబాబాద్ : 9985418040
తొర్రూరు : 9985408003 జయశంకర్ : 9985401232



పాఠశాలకు బేంచీల బహూకరణ



మాట్లాడుతున్న ఎంఈవో ఎల్.రాజేశ్‌కుమార్

దామెర, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఊరుగొండ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల(ఎంపీపీఎస్)కు బెస్ట్ రన్నర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బేంచీలతో పాటు ఎల్ఈడీ టీవీ, సౌండ్ సిస్టమ్‌లను బహూకరించారు. ఈ సందర్భంగా శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా ఎంఈవో ఎల్.రాజేశ్‌కుమార్ హాజరై మాట్లాడారు. బెస్ట్ రన్నర్స్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల ఉపయోగార్థం పలు రకాలైన వస్తువులను అందించడం అభినందనీయమని ఆయన తెలిపారు. కార్యక్రమంలో బెస్ట్ రన్నర్స్ స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు రమేష్, శ్రీనివాస్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వై.సత్యనారాయణ, ఏఏపీసీ చైర్మన్ రమ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పోరిక రమాదేవి, ఉపాధ్యాయులు రేణుక, శ్రీదేవి, సమత, సునీత, జయ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



ఎంపీడీవోకు వినతి పత్రం అందజేస్తున్న మాజీ ఎంపీపీ అశోక్‌ముఖర్జీ, మాజీ జడ్పీటీసీ రవి, తదితరులు

మూడో ఎంపీటీసీ స్థానాన్ని కేటాయించాలి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మండలంలోని ముల్కనూర్ మేజర్ గ్రామపంచాయతీ జనాభాను దృష్టిలో పెట్టుకొని 3వ ఎంపీటీసీ స్థానాన్ని కేటాయించాలని ఎంపీడీవో వీరేశంకు మాజీ ఎంపీపీ అశోక్‌ముఖర్జీ, మాజీ జడ్పీటీసీ వంగ రవీందర్‌లు శనివారం వినతి పత్రం అందజేశారు. గతంలో ముల్కనూర్‌లో రెండు ఎంపీటీసీ స్థానాలు మాత్రమే ఉన్నాయన్నారు. ముల్కనూర్‌కు 10వేల జనాభా దాటిందని దీంతో మూడో ఎంపీటీసీ స్థానాన్ని కేటాయించాలని వారు కోరారు. కార్యక్రమంలో మాజీ జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ నవాబ్‌పాషా, ధర్నా శ్రీనివాస్, ఎదులాపురం తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

అలాగే రాంనగర్ గ్రామపంచాయతీని సుమారు 10కిలో మీటర్ల దూరంలో ఉన్న రంగయ్యపల్లి ఎంపీటీసీకి మార్చవద్దని రాంనగర్ గ్రామస్థులు నరేష్, పర్నాందుల వెంకట్, శ్రీను తదితరులు వినతి పత్రం అందజేశారు. అలాగే బొల్లోనిపల్లి గ్రామానికి గట్లనర్సింగాపూర్ ఎంపీటీసీకి కలపవద్దని, ఆ గ్రామ మాజీ సర్పంచ్‌లు గోనెల సంపత్, పున్నం రాజులు ఎంపీడీవోకు వినతి పత్రం సమర్పించారు. రాంనగర్, బొల్లోనిపల్లి గ్రామాలను ఒక ఎంపీటీసీ స్థానంగా కల్పించాలని కోరారు.

నష్ట పరిహారం చెల్లిస్తేనే భూములిస్తాం..

గ్రీన్ ఫీల్డ్ భూ బాధిత రైతులు



తహసీల్దార్‌కు వినతి పత్రం అందిస్తున్న భూ బాధిత రైతులు

దామెర, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి):నాగ్‌పూర్- అమరావతి (ఆంధ్రప్రదేశ్) కారిడార్ గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే రోడ్డు నిర్మాణంలో భూములు కోల్పోతున్న తమకు తగిన నష్ట పరిహారం చెల్లిస్తేనే భూములను ఇస్తామని భూ బాధిత రైతులు తెలిపారు. శనివారం మండలంలోని పులుకుర్తి గ్రీన్ ఫీల్డ్ ఎక్స్‌ప్రెస్ హైవే భూ బాధిత రైతులతో స్థానిక ఎస్సై అశోక్ పోలీస్ స్టేషన్‌లో చర్చలు జరపగా సఫలీకృతం కాకపోవడంతో వారిని తహసీల్దార్ జ్యోతివరలక్ష్మీదేవి వద్దకు తీసుకెళ్లారు. అయినా సమస్య కొలిక్కి రాలేదు. తమకు ఎకరానికి రూ.10కోట్లు నష్ట పరిహారం చెల్లించాలంటూ తహసీల్దార్‌కు బాధిత రైతులు తమ వినతి పత్రం అందచేశారు. నష్టపరిహారంతో పాటు టోల్ రుసుంలోనూ 70శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో భూ బాధిత రైతులు పెంచాల రఘు, కుమారస్వామి, రవీందర్, రాజేందర్, బొల్లం వేణుగోపాల్, దుబాసి సురేష్, పెంచాల సంజీవయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం, బ్యాలెట్ బాక్స్ కోర్టుకు అప్పగింత

వరంగల్ కార్పొరేషన్, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యో తి): గ్రేటర్ వరంగల్ నగర పాలక సంస్థ పరిధిలో 2021 ఏప్రిల్ 30న జరిగిన కార్పొరేషన్ ఎన్నికల్లో అవకతవకలు జరిగినట్లు ఓ వ్యక్తి జిల్లా కోర్టును ఆశ్రయించాడు. 34వ డివిజన్‌లో జరిగిన ఎన్నికలకుగాను ఓట్ల లెక్కింపు సరిగా జరగలేదని తిరిగి ఓట్ల లెక్కింపు జరగాలని కోర్టుకెక్కాడు. తప్పుడు లెక్కలు చేయడం వల్లనే ఓటమి పాలయ్యానని ఆరోపిస్తూ బైరి శ్యాంసుందర్ అనే వ్యక్తి కోర్టును ఆశ్రయించాడు. దీంతో ఆరు మాసాల గడువులోగా కోర్టుకు జవాబు ఇవ్వాలని బల్దియా అధికారులకు కోర్టు నుంచి పలు మార్లు నోటీసులు జారీ చేసింది. అయినా ఇక్కడి అధికారులు స్పందించలేదు. సుమారు 180 సార్లు కేసు న్యాయస్థానానికి చేరింది. దీంతో కోర్టు చివరికి శనివారం వరంగల్ బల్దియా అధికారులకు అక్షింతలు వేసింది. బల్దియా కార్యాలయంలో దాచి ఉంచిన బ్యాలెట్‌బాక్స్‌తో పాటు అందులో నిక్షిప్తం చేసిన ఈవీఎం మిషన్‌లను జిల్లా కోర్టుకు అందజేయాలని ఆదేశించింది. ఈ క్రమంలో బల్దియా అధికారులు 34వ డివిజన్ ఓట్ల బ్యాలెట్ బాక్స్‌ను అప్పచెప్పారు.

మళ్లీ అదే తంతు

● రోడ్లపైనే చిరువ్యాపారుల అమ్మకాలు ● ఇబ్బందులు పడుతున్న వాహనదారులు
● ఎమ్మెల్యే ఆదేశాలతో ఇటీవల తొలగింపు ● తిరిగి మళ్లీ నిర్వహిస్తున్న వైనం



రోడ్లపై చిరువ్యాపారాలు నిర్వహిస్తున్న దృశ్యం

పరకాల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): పరకాల పట్టణంలో శుభ్రమైన రోడ్లు, సరైన డ్రెయినేజీ, ప్రయాణానికి ఇబ్బందులు లేకుండా రోడ్లు నిర్మించాలని స్థానిక ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి ఇటీవల తెలిపారు. పరకాల పట్టణంలోని ప్రతి వీధిని ఇటీవల ఎమ్మెల్యే సందర్శించి ప్రజల సమస్యలను ఆయన అడిగి తెలు సుకొని దానికి అనుగుణంగా నిధులను మంజూరు చేస్తున్నారు. ఈ క్రమంలో పరకాల పట్టణంలో ఎమ్మెల్యే కాలి నడకన తిరుగుతుండగా కూరగాయల మార్కెట్ సమీపంలో రోడ్లపైనే కూరగాయలు, చేపల అమ్మకాలు నిర్వహించడంతో ఉదయాన్నే పెద్ద సంఖ్యలో జనాలు వాహనాలను నిలుపుకొని రోడ్లపైనే కొనుగోలు చేయడం గమనించారు. దీంతో వచ్చి పోయే వాహనదారులు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడాన్ని ఎమ్మెల్యే గమనించి రోడ్లపై ఎవరూ చిరువ్యాపారాలు చేయకూడదని మార్కెట్ ఆవరణలో వ్యాపారాలు నిర్వహించాలని ఆదేశించారు. అయినప్పటికీ రోడ్లనేపై అమ్మకాలు చేస్తుండగా వాహనదారులను ఇబ్బందులకు గమనించిన స్థానిక సీఐ క్రాంతి కుమార్ సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని వ్యాపారస్తులను రోడ్లపై నుంచి ఖాళీ చేయించారు. అమ్మకాలను మార్కెట్ ఆవరణలోనే కొనసాగించాలని సూచించారు. ఒక్కటి రెండు రోజులు మార్కెట్ ఆవరణలో వ్యాపారాలు నిర్వహించుకున్న సమయంలో మార్కెట్ రోడ్డులో ప్రశాంత వాతావరణం నెలకొంది. వచ్చి పోయే వాహనదారులు రోడ్లపై ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రయాణం చేశారు.



అసంపూర్తిగా ఉన్న నూతన కూరగాయల మార్కెట్ భవనం

ఇటు ఎమ్మెల్యే, అటు పోలీసులు చెప్పినా కూడా ఇటీవల వ్యాపారస్తులు మళ్లీ రోడ్లపైనే వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీంతో వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మార్కెట్ లోనే అమ్మకాలు జరిగేలా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

కూరగాయల మార్కెట్‌ను పూర్తి చేయాలి

పరకాల పట్టణంలో నూతన హంగులతో కొత్త వెజిటేబుల్ మార్కెట్‌ను ప్రారంభించాలనే లక్ష్యంతో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నాలుగు సంవత్సరాల క్రితం రూ. 4 కోట్ల 50 లక్షల నిధులతో పట్టణంలోని వెల్లంపల్లి రోడ్డు మార్గంలో పశువుల సంత సమీపంలో నూతనంగా మార్కెట్‌కు శంకుస్థాపన చేసి ప్రారంభించారు. 70శాతం పనులు పూర్తయినా మరో రూ. 2 కోట్ల నిధులు అవసరం ఉండటంతో ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. ఇటీవల జరిగిన ప్రభుత్వం మారడం నిధుల కొరతతో మార్కెట్ పనులు నిలిచిపోయాయి. ప్రస్తుత ప్రభుత్వం నిధులు మంజూరు చేసి కూరగాయల మార్కెట్ నిర్మాణాన్ని పూర్తి చేయాలని పరకాల ప్రజలు కోరుతున్నారు.

ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దు



చిరు వ్యాపారులు రోడ్లపైనే వ్యాపారం నిర్వహిస్తూ వాహనదారులకు ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దు. చట్టవిరుద్ధంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం. రోడ్లపై ఎవరూ వ్యాపారాలు చేయకూడదు. నిబంధనల ప్రకారం కూరగాయలు మార్కెట్‌లోనే విక్రయాలు జరుపాలి. ఎవరైనా అమ్మకాలు జరిపితే చర్యలు తప్పవు.

\- సీఐ క్రాంతి కుమార్

మాటల మరాఠీ కేసీఆర్

ప్రజలను తప్పుదోవ పట్టించే మాజీ సీఎం వ్యాఖ్యలు

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

పరకాల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ప్రజలు ఫామ్ హౌస్ పాలన, గడీల పాలన కోరుకోవడం లేదని ప్రజాపాలన ఇందిరమ్మ రాజ్యాన్ని కోరుకుంటున్నారని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి అన్నారు. శనివారం పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నాకూడా ఇచ్చిన ఆరు గ్యారంటీలను ప్రాధాన్యతాక్రమంలో అమలు చేస్తూ అన్ని వర్గాల ప్రజలకు అండగా ఉంటుందని తెలిపారు. అర్హత ఉన్న ప్రతీ వర్గానికి సంక్షేమ ఫలాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వమన్నారు. గత పది సంవత్సరాలుగా రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని వారికి మాట్లాడే అర్హత లేదన్నారు. బీఆర్ఎస్ నాయకులు సోషల్ మీడియా సెంటర్లు పెట్టి ఫేక్ న్యూస్ క్రియేట్ చేసి ప్రచారం చేస్తున్నారని, వారి మోస పూరిత మాటలు ప్రజలు నమ్మే స్థితిలో లేరని చెప్పారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయానికి రాలేదని, ప్రతిపక్ష నేతగా ఏడాది నుంచి అసెంబ్లీని చూడలేదన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు డబ్బులు ఇచ్చి నిలబెట్టినా ప్రజలు చిత్తుచిత్తుగా ఓడిస్తారన్నారు. మాజీ సీఎం కేసీఆర్ ప్రజలను తప్పుదోవ పట్టించేలా మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే రేవూరి తెలిపారు. ఈ సమావేశం లో కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆలయ చైర్మన్‌కు సన్మానం

పరకాల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): శ్రీ కుంకుమేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్‌గా నియమితులైన కొలుగూరి రాజేశ్వర్ రావును త్రివర్ణ పెయింటర్స్ అసోసియేషన్ నాయకులు శనివారం ఘనంగా సన్మానించారు. పరకాల పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో అసోసియేషన్ అధ్యక్షుడు మహ్మద్ రబ్బానీ అధ్యక్షతన చైర్మన్‌గా రెండో సారి ఎన్నికైన సందర్భంగా శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు సంజీవ్ కుమార్, ప్రధాన కార్యదర్శి రమేశ్, ఉపాధ్యక్షులు శేఖర్, కోశాధికారి బొచ్చు నాగరాజు, సహాయ కార్యదర్శి కొర్నెలు, సభ్యులు మహేశ్, సుమన్, ఉప్పరి అయిలయ్య, కుమార్, మొగిలి, రవి, రాజు, గోపాల్, సంపత్, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీశివమార్కండేయ దేవాలయ అభివృద్ధికి కృషి

భూపాలపల్లి ఎమ్మెల్యే
గండ్ర సత్యనారాయణరావు



మార్కండేయ స్వామికి పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే గండ్ర

శాయంపేట, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని శ్రీ శివమార్కండేయ దేవాలయాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మార్కండేయ జయంతి సందర్భంగా దేవాలయంలో నిర్వహించిన వేడుకలలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజాపాలనలో సంక్షేమంతో పాటు అభివృద్ధి చేస్తామని తెలిపారు. అనంతరం మండలంలోని సూరంపేటలో పలువురు బాధితులను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ మం డల అధ్యక్షుడు దూదిపాల బుచ్చిరెడ్డి, వేజ్‌బోర్డు మెంబర్ చంద్రప్రకాష్, చల్లా చక్రపాణి, మారపెల్లి బుజ్జన్న, బోనపెల్లి రఘుపతిరెడ్డి, చిందం రవి, చింతల రవిపాల్, దుబాసి క్రిష్ణమూర్తి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

● ఆత్మకూరు: భక్త మార్కండేయ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రంలోని పద్మశాలి మార్కండేయ సేవాసమితి ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలు ముఖ్య అతిథిగా రాష్ట్ర కమిటీ నాయకుడు దుబాసి శివశంకర్, జిల్లా అధ్యక్షుడు చందా మల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాజేందర్, యూత్ అధ్యక్షుడు యాదగిరి హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర, జిల్లా పెద్దలను సన్మానించారు. సాయంత్రం కన్నుల పండుగగా శోభాయాత్రను నిర్వహించారు. కార్యక్రమంలో మండల నాయకులు వెంకటేశ్వర్లు, ప్రవీణ్, రవీందర్, దేవరాజ్, ప్రసాద్, రజిఇతత్, వేణు, కేదారి, శంకర్, కుల పెద్దలు పాల్గొన్నారు.

మండల ప్రత్యేక అధికారికి ఘనంగా వీడ్కోలు

ఆత్మకూరు, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): హౌసింగ్ బోర్డు ఇంజనీర్, మండల ప్రత్యేక అధికారిగా విధులు నిర్వహిస్తున్న దోర్నాల రాజేందర్ ఉద్యోగ విరమణ సందర్భంగా అధికారులు, ప్రజలు ఘనంగా వీడ్కోలు పలికారు. అ మేరకు శనివారం ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తహసీల్దార్ జగన్మోహన్‌రెడ్డి, ఏపీవో రాజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శులు ప్రత్యేక అధికారి రాజేందర్ దంపతులకు పుష్పగుచ్చాలను అందజేసి, శాలువాలతో సత్కరించారు. ప్రత్యేక అధికారిగా మండలానికి ఎనలేని సేవలందించారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

జీతాలు చెల్లించి పే స్కేల్ అమలు చేయాలి

● ఉపాధి హామీ ఉద్యోగుల పెన్‌డౌన్ సమ్మె ● జాక్ జిల్లా చైర్మన్ కుమారస్వామి



ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలుపుతున్న ఉపాధి హామీ ఉద్యోగులు

ఐనవోలు, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం(ఎన్ఆర్ఈజీఎస్) ఉద్యోగుల మూడు నెలల వేతనాలు చెల్లించి పేస్కేల్‌ను అమలు చేయాలని ఉద్యోగుల జిల్లా జేఏసీ చైర్మన్, ఐనవోలు ఏపీవో నక్క కుమారస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు శనివారం ఎంపీడీవో కార్యాలయం ఎదుట నిరసన తెలిపి పెన్‌డౌన్ సమ్మె చేశారు. ఈ సందర్భంగా జేఏసీ చైర్మన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మూడు నెలలుగా జీతాలు ఇవ్వకపోయినా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల అమలు పనులను ఉపాధి హామీ పథకం ఉద్యోగులు ఎంతో కష్టపడి చేస్తున్నారన్నారు. జీతీలు రాని కారణంగా ఇల్లుగడవడం కష్టంగా ఉందని పిల్లలు ఫీజులు, ఇంటి కిరాయిలు చెల్లించలేని దుస్థితిలో ఉన్నామని విచారం వ్యక్తం చేశారు.

ఉపాధి హామీ పథకంలో వివిధ క్యాడర్లలో విధులు నిర్వహిస్తున్న వారికి వెంటనే జీతాలు చెల్లించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు కె. లింగయ్య డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 19 సంవత్సరాలుగా ఉపాధి పథకంలో పనిచేస్తున్న ఉద్యోగులపై ప్రభుత్వం నిర్లక్ష్య ధోరణిని అవలంబిస్తోందన్నారు. జీతాలు సత్వరమే విడుదల చేయాలని లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో నాయకులు కొంకాల నారాయణరెడ్డి, మడిగే నాగరాజు, జన్నపురెడ్డి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నేటీ బీసీ గర్జనను విజయవంతం చేయండి

బీసీ సెల్ మండల అధ్యక్షుడు నాగరాజు

ధర్మసాగర్ , ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి) : బీసీల రిజర్వేషన్ సాధన కోసం నిర్వహిస్తున్న బీసీ గర్జనను విజయవంతం చేయాలని బీసీ సంఘం ధర్మసాగర్ మండల శాఖ అధ్యక్షుడు యాట నాగరాజు శనివారం అన్నారు. హనుమకొండ ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్‌లో ఆదివారం మధ్యాహ్నం కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. మండలం నుంచి బీసీలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

బాధిత కుటుంబానికి అండగా ఉంటాం..

డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు



బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం అందిస్తున్న కాళీప్రసాదరావు

దామెర, ఫిబ్రవరి 1(ఆంధ్రజ్యోతి): బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా అండగా ఉంటామని బీజేపీ రాష్ట్ర నాయకుడు డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు తెలిపారు. మండలంలోని కోగిల్వాయిలో ఇటీవల రేగుల శ్రీనివాస్ అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న డాక్టర్ పగడాల కాళీప్రసాదరావు శనివారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు వేల్పుల రాజ్‌కుమార్, మాజీ మండల అధ్యక్షుడు జంగిలి నాగరాజు, సూర చందర్, బూత్ అధ్యక్షుడు చుక్క మహేందర్, పెరుగు స్పందన, గోల్కొండ రవి, సంగనబోయిన వేణు, పాలకుర్తి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

నేలకొరిగిన బహుజన కెరటం ప్రభాకర్

మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): బహుజన ఉద్యమం, తెలంగాణ ఉద్యమంలో ప్రజలను చైతన్యవంతులు చేసిన చెప్యాల ప్రభాకర్ మరణం బాధాకరమని మాజీ ఎమ్మెల్యే అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ధర్మారంలోని ప్రభాకర్ ఇంట్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో వేముల జగదీష్, చెప్యాల ప్రకాష్, బొక్క దావిద్, పప్పు పోచయ్య, చందర్‌రావు, నాగరాజు, కిరణ్, సురేష్, కంకల సమ్మయ్య, కొత్తకొండ దేవస్థానం మాజీ చైర్మన్ పిడిశెట్టి కనకయ్య, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి

వేలేరు ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర్‌రావు తన ఎమ్మెల్యే పదవికి వెంటనే రాజీనామా చేయాలని కాంగ్రెస్ మండల నాయకుడు సద్దాంహుసేన్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో కేసీఆర్ తీరును నిరసిస్తూ ఫ్లకార్డును ప్రదర్శించి ఆయన నిరసన చేపట్టారు. గజ్వేల్ నియోజకవర్గం ప్రజలు కేసీఆర్‌ను ఎంతో ఆశతో ఎన్నికల్లో గెలించారన్నారు. కానీ ఆయన గెలిచి ఏడాది గడిచినా ఎమ్మెల్యేగా అసెంబ్లీకి రాకుండా జీతం ఎందుకు తీసుకుంటున్నాడని ఆరోపించారు. ప్రజాసమస్యలపై పట్టింపు లేని కేసీఆర్, వెంటనే తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలని అంబేద్కర్ సెంటర్‌లో ఆయన డిమాండ్ చేశారు.

బడ్జెట్‌లో అన్ని వర్గాలకు ఊరట

బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి జయంత్‌లాల్

పరకాల, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): దేశ ఆర్థికమంత్రి నిర్మాల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని అన్ని వర్గాల ప్రజలకు ఊరట లభించిందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌పి. జయంత్‌లాల్ అన్నారు. కేంద్ర బడ్జెట్‌పై ఆయన మాట్లాడుతూ బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోదీ పాలనలో దేశం అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతోందన్నారు. దేశ రక్షణ రంగాన్ని బలోపేతం చేస్తూనే అన్ని రంగాలకు సమ ప్రాధాన్యమిస్తూ బడ్జెట్ కేటాయించడం హర్షనీయమన్నారు. ధాన్య కృషి యోజన, కిసాన్ క్రెడిట్ కార్డు పరిధి రూ. 3 లక్షల నుంచి రూ. 5 లక్షలకు పెంచడం రైతులకు ఎంతో లబ్ధి చేకూరుతుందన్నారు.

'లక్ష డప్పులు.. వేల గొంతులు' విజయవంతం చేయాలి



డప్పుచప్పుళ్లతో ర్యాలీ నిర్వహిస్తున్న దళిత సంఘాల నాయకులు

భీమదేవరపల్లి, ఫిబ్రవరి 1 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ వర్గీకరణ సాధన కోసం వేల గొంతుకలు.. లక్షల డప్పుల హైదరాబాద్‌లో నిర్వహించే మహా ప్రదర్శనను విజయవంతం చేయాలని దళిత సంఘాల నాయకులు కోరారు. శనివారం మండలంలోని ముల్కనూర్ ప్రజాగ్రంథాలయంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో పోస్టర్‌ను ఆవిష్కరించారు. అదే విధంగా కొప్పూర్‌లో అంబాల చక్రపాణి ఆధ్వర్యంలో డప్పు చప్పుళ్లతో ర్యాలీ నిర్వహించారు. 30ఏళ్ల నుంచి వర్గీకరణ సాధన కోసం మాదిగలు ఎదురుచూస్తున్నారన్నారు. కార్యక్రమంలో ముల్కనూర్ మాజీ సర్పంచ్ మాడ్గుల కొంరయ్య, నాయకులు కొల్గూరి రాజు, రేణికుంట్ల బిక్షపతి, కండె సుధాకర్, గజ్జెల సురేష్, తాళ్లపల్లి ఆశీర్వాదం, శిఖ సురేష్, బుగ్గ సుధీర్, మాడ్గుల వీరస్వామి, మాడ్గుల పోచయ్య, బాబు, కొమ్ముల రవీందర్, రేణికుంట్ల బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.